Reg. No. 1118.

విడిపత్రిక 1 అణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Thursday, 14-10-1943 No. 163

స్పెయిను మిత్రపక్షం చేరునా?

అజోర్సు ఒడంబడికవల్ల కలుగగల పరిణామం

లండను, అక్టోబరు 13:—అజోర్సు ఒప్పందము జరిగిన కారణమున జర్మనీ ఐస్రియను పెనిన్సులాను యుద్ధంలోకి లాగటానికి ప్రయత్నిస్తే స్పెయిను మిత్రపక్షమున చేరిపోరాడగలదని రాయిబరు ప్రత్యేకవిలేఖరి లిస్బనునుండి యీవార్త పంపినవార్త దెలుపుచున్నది. స్పెయినుకు హామీదెలుపుతూ పోర్చుగీసు అధికారప్రకటన వెలువడిన విషయము గమనిస్తే అంతకుముందు పోర్చుగీసు ప్రధాని డా॥ సాలాజారుగారు స్పెయిను విదేశాంగమంత్రి జనరలు జార్డానాగారితో ఆదివారం నాడు స్పెయిను సరిహద్దుద్దర్శనం భావనలు గావించారనే వార్తను బలపరుస్తున్నవని యీ విలేఖరి దెలుపుచున్నాడు.

ఫ్రాంకో ప్రకటన

స్పెయిను కదు జాగరూకతతో పరిస్థితులను గమనిస్తూ తాటస్థ్యాన్ని వహించగలదని జనరలు ఫ్రాంకోగారు మాడ్రిడ్‌లో ప్రకటించిరి

అజోర్సు ఒడంబడిక సమాచారం తెలియనే లిస్బనులో జర్మనుమంత్రి బారన్ వాన్ హ్యూన్‌గారు పోర్చుగీసు విదేశాంగ కార్యాలయానికి వెళ్లి అక్కడ ఒక గంటసేపు బ్రాడ్రుపుచ్చిరి. వారు డా॥ సాలాజార్‌గారితో కూడా మాట్లాడిరి.

అజోర్సులో స్థావరములను అమెరికా దేశం బ్రిటనుతోకలిసి వాడుకోగలదని రూజువెల్టుగారు చెప్పిరి. అవసరమైతే యితర మిత్రదేశాలుకూడా ఆ దీవిని వాడుకోవచ్చును. అజోర్సుదీవిని పూర్తిగా తామే స్వాధీనపరుచుకొనే ఉద్దేశ్యమేమాత్రం అమెరికా బ్రిటనుదేశాలకు లేదని పోర్చుగలకు తెలుపబడెనని రూజువెల్టుగారు చెప్పిరి.

జర్మనీ బహుశా కయ్యానికి దిగదు

వాషింగటను, అక్టోబరు 13 — పోర్చుగలుతో జర్మనీ బహుశా కయ్యానికి దిగదని యిక్కడ విషయాలు బాగా తెలిసినవర్గాల వారు దృఢముగా అభిప్రాయపడుచున్నారు. అజోర్సు స్థావరాలను బ్రిటిషుసైన్యాలిప్పటికే ఆక్రమించుకొంటున్నవని యిక్కడ నమ్మబడుచున్నది కొన్ని మిత్రనావలు అజోర్సు చేరినవి.

బొగ్గుగనులను జాతీయపరి మొనర్చుట

కామన్సుసభలో చర్చలు అభయం

వెస్టమినిస్టరు, అక్టోబరు 13:— తలవని తలంపుగా బ్రిటిషుప్రధాని చర్చిల్ నేడు కామన్సుసభలో బొగ్గుగనుల నర్చలో పాల్గొనటానికి నిశ్చయించెను. ఈ నిర్ణయం వల్ల కామన్సుసభ్యులు ఈ సమస్యపై పోటు పుచ్చుకొనవలసిన అవసరం తప్పుతుందని తలంచిరి.

చర్చిలుగారు బొగ్గుగనుల వారికి ఈ క్రిందివిధంగా అభయమిచ్చిరి. "ప్రస్తుతమున్న కంట్రోలు విధానం, ఏ మేని స్వల్ప మార్పులతో యుద్ధానంతరం పార్లమెంటు తిరిగి ఈ పశ్నిమ నిర్మాణాన్ని గురించి నిర్ణయించేవరకూ అమలులో వుంటుంది. అన్ని పార్టీలు చేరి ఒక ఒడంబడిక కావించుకొనడంవల్లగాని, జనరల్ ఎలెక్షనువల్లగాని చివరకీ విషయంలో నిర్ణయం జరుగుతుంది. కాని, అంతవరకు మాత్రం బొగ్గుపరిశ్రమ నిర్మాణంలోగాని కంట్రోలు విధానంలోగాని ఏవిధమైనమార్పు జరగదు. యజమానులకు తగిన నష్టపరిహారం యిచ్చిన పక్షంలో ఈ పరిశ్రమ ప్రభుత్వపరం కావలసిందే అన్న సిద్ధాంతాన్ని అందరూ ఆమోదిస్తున్నారు. కాని యుద్ధావసరాలనెపమొంద ఏ దొకవిధంగా దిడ్డింతనుండా ప్రధానమైన సాంఘిక, రాజకీయ సంస్కరణలను ప్రవేశపెట్టడాన్ని మాత్రం మనం నివారించాలి. బొగ్గుగనులను ప్రభుత్వవశంకిందికి తేవటంచేతనే యుద్ధం గెలుస్తామని తరుణవైద్యే తప్ప, జనరల్ ఎలెక్షన్ లేకుండా ఇంతటి సంస్కరణను మనం ప్రవేశపెట్టరాదు "

జర్మనురైల్వే ఇంజనులు వెళ్లెలు ఇస్టాన్బులు చేరెను

లండను, అక్టోబరు 13:—ఎక్కువసంఖ్యగల జర్మను రైలుపెట్టెను ఇంజనులు యిపుడే ఇస్టాన్బులు చేరినవని జర్మనురేడియో యీదినం చెప్పెను.

బెంగాలులో క్షామబాధితులు

కలకత్తా, అక్టోబరు 13:— నిన్న కలకత్తాలో పలు ఆసుపత్రులలోనే 184 క్షామ బాధితులు చేర్చబడిరి. 86 మంది చనిపోయిరి. 81 మంది ఆసుపత్రులనుండి పంపివేయబడిరి.

మీ పైరులలో నిగాలియొక్క ఒత్తిడి శక్తిని ఎల్లప్పుడు సరిచేయుడు—

తక్కువగాలితో నింపుటవలన పైకప్పు యొక్కగోడల వంపు ఎక్కువైశ్వరగా అరిగిపోయి త్వరపిడిరములను త్రెంపివేయును. దీనిమూలమున నడుపుట కుకూడా ఎక్కువ శక్తిగావలయును. తగినగాలి ఉన్నదోలేదో వారమునకొకసారైనను, ప్రెషర్ గేజ్ ద్వారా సరిచూడవలెను.

మించినబరువు వేయుటనుగించ వలెను—

ఒకపైరు మోయుటకలిగిన బరువుపాని కరువాటమును బట్టియుండును. పైరుమోయగల చివ్వమువరువు మూడిరదు కేటలాగులోకలదు. దానినిమించరాదు. లేనిచోట్ల పైరు జీవితము కొంతతగ్గును.

మీపైరులను తరుచుపరీక్ష చేయండి—

మంచిరోడ్ల మీదనయినను, పైరులుపనిచేయునపుడు, రాత్రి. నూదులువాటికి తరుచుగ్రుచ్చుకొనియుండును. అందుచే తరచువాటిని పరీక్ష చేసివాటిని తీసివేయనిచో అవి తరువాత పెద్దచిల్లులుపడునట్లు చేయును.

చాలావేగముపనికిరాదు—

త్వరగా నడుపుటకు ఎంత శక్తి ఉపయోగింప వలెనో తెలిసినదే. పైరుయొక్క సరాసరి జీవితము. అదినడచు వేగమును బట్టియాక్రింది విధముగా మారును.

గంటకు 30 మైళ్లదొప్పునడపినచో		100%	పైరుజీవితము
,, 40 మైళ్లు	,, ,,	80%	,,
,, 50 మైళ్లు	,, ,,	55%	,,

మితవేగముగా పోవుట అనగాపూర్తి కాలము పైరులు మన్నుట.

ఇండియా పైరు

F 1.17.-15

క్రిమియాలో రష్యను సేనలు దిగినవి

మెలిటోపోల్ వీధులలో పోరాటం

లండను, అక్టోబరు 13:—సోవియటు సేనలు నిన్న క్రిమియా దక్షిణతీరపు రేవుపట్టణములలో నొకటియగు యాల్టాపద్దదిగిన వని, జర్మను సైనికన్యాయస్థానము కెప్టెన్ లుడ్విగ్ ప్రకటించెను.

మెలిటోపోల్ వీధులలో పోరాటం

మాస్కో, అక్టోబరు 13:— మూడుదినములు రాత్రింబగళ్లు భీకర పోరాటముల ఫలితముగ మెలిటోపోల్ రంగమునందలి సోవియటుసేనలు, మెలిటోపోల్‌నకు ఉత్తరముగను దక్షిణముగను గల జర్మను సైనికస్థావరముల భేదించుకొని, మాలోచన్యా నదిని దాటి 56 పైళ్లు పురోగమించెనని నేటి రాత్రి రష్యను ప్రకటన దెలుపుచున్నది.

సోవియటుసేనలు మెలిటోపోల్ పట్టణము ప్రవేశించెననియు, నగరవీధులయందిపుడు దారుణమగు పోరాటములు సాగుచున్నవనియు సోవియటు అధికారులు ప్రకటించిరి.

కీవ్‌నగరమంత అగ్నిజ్వాలలు

కీవ్‌నగరమున కొన్ని ప్రదేశములలో అగ్నిజ్వాలలు లేచుచున్నవనియు సోవియటు గస్తీదళములనుండి వచ్చిన వార్తలు దెలుపుచున్నవి.

డినీపరు పడమటితీరమున జేరిన సోవియటు సేనలు దక్షిణమున కీవునగరమును, ఉత్తరముఖముగ గోమెల్‌ను చుట్టుముట్టుటకు ప్రయత్నించుచున్నవి. దానిని నిరోధించుచున్న జర్మను సేనలు, చావునకు తెగించి దారుణముగ పోరాడుచున్నవి.

త్రైరాజ్యసమావేశం

చర్చనీయాంశాలు - 'ప్రవాద' వ్యాఖ్య

మాస్కో, అక్టోబరు 13:—మాస్కోలో జరగనున్న బ్రిటిషు, అమెరికా, రష్యనుప్రభుత్వాల సంప్రదింపులను గురించి సోవియటు అధికారయుతమైనవ్యాఖ్యానం 'ప్రావడా' పత్రికలో నేడు వెలువడింది: అందులో ఇట్లావున్నది. "రేపుమాపట జరగబోయే సమావేశంయొక్క కార్యక్రమంలో 'రష్యాయొక్క సరిహద్దుల నిర్ణయము' 'బాల్టికురాజ్యాల ప్రతిపత్తి' మొదలైన అంశాలు చర్చకు రాబోతున్నవని అసంబద్ధమైన అభూతకల్పనలు జేసి నదరుబోతులు కొందరు చిక్కులు కల్పించటానికి యత్నిస్తున్నారు. అమెరికా సం॥ రా॥ సంహద్దులుగాని, కాలిఫోర్నియా రాజ్యాంగ ప్రతిపత్తిగాని ఏవిధంగానైతే ఈ సమావేశంలో చర్చించబడటం అసంభవమో అదేవిధంగా సోవియటు సరిహద్దుల చర్చకూడ అసంబద్ధమూ, అసంభవమని అందరికీ తెలిసిన సంగతే.

ఈ సంభాషణలో ప్రధాన విషయం యుద్ధం త్వరగా ముగించేటందుకు సంయుక్త ప్రయత్నం చేయటం అనే విషయమొక్కటే. అమెరికా, బ్రిటను, రష్యాలు రాజకీయ సైనిక, ఆర్థిక విషయాల్లో ఎంత కలిసి మెలిసి వ్యవహరిస్తే అంతత్వరగానూ, సంపూర్ణంగానూ హిట్లరు జర్మనీ చితికి పోతుంది. యుద్ధానంతర, శాంతి పునర్నిర్మాణాలు కూడా అంత బలీయంగా వుంటవి.

జర్మనీ సంధిప్రయత్నాలు

నాయకులలో విభేదాలు

స్టాక్‌హోం, అక్టోబరు 12:— బ్రిటను అమెరికాలతో జర్మనీ ప్రత్యేకసంధి చేసుకోవాలని డా॥ గెబ్బల్స్, హెర్ హిమ్లరు అభిప్రాయంతో ఉన్నట్లును యీ కారణంచేత జర్మనీ నాయకులమధ్య చీలికయిటీవల ఒక సమావేశంలో ఏర్పడినదనియు స్వెంస్కా డాగ్‌బ్లాడెట్ పత్రిక బర్లిను విలేఖరి దెలుపుచున్నాడు. మార్షలు గోరింగుగారును సైనికవర్గంవారును రష్యాతో విడి సంధిపోరాదనియు యీ విలేఖరి దెలిపెను. తూర్పురంగం స్థిరపడేవరకు ఎట్టి చర్యయును సాధ్యపడదని హిట్లరు నిర్ణయించిన లాగున తెలుస్తున్నది.

ఆహార విధానము

కేంద్రసలహాసంఘ స్థాపన

శ్రీ వాస్తవాగారి ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 13:—నేడు, ఇండియాప్రభుత్వ ఆహారశాఖ సభ్యుడగు సర్ జే. పి. శ్రీ వాస్తవాగారు న్యూ ఢిల్లీలో అ. భా. ఆహారసభను ప్రారంభించుచు, ఆహారసమస్య విషయమై ప్రభుత్వమువారికి సలహానొసంగ అన్నిముఖ్యవర్గముల ప్రతినిధులతో కూడిన ఒక కేంద్రసంఘము ఏర్పరుచు నుద్దేశ్యమును ప్రకటించిరి. అన్నములేక అలమటించుచున్నవారికి అన్నమిడుటకును, దేశములోగల ఆహారపదార్థములను న్యాయముగా పంచుటకును ప్రభుత్వము వారు చేయుచున్న ప్రయత్నములకు ప్రజలు తోడ్పడవలెనని ఆయనకోరెను.

ఆహారస్థితివిషయమై ప్రశస్తమైన నివేదికను సమర్పించినందుకు శ్రీ వాస్తవాగారు ఫుడ్ గ్రెయిన్సుపాలిసీ కమిటీవారి నెంతయు ప్రశంసించెను. సదరు నివేదిక స్థితిగతులను స్పష్టముగా వివరించుట మాత్రమేగాక, ముందుకు ఆచరణయోగ్యమైన ప్రణాళికనుగూడ సూచించెనని ఆయన చెప్పెను.

ఎగుమతులు దిగుమతులకంటె హెచ్చుగా వుండరాదని సదరు కమిటీవారు గావించిన సలహాను ప్రభుత్వమువారంగీకరించిరనియు, ఆహార పదార్థములను దిగుమతి చేయుటకు అవసరమగు డబ్బును సమకూర్చ ప్రభుత్వమువారు సర్వ ప్రయత్నములు గావింతురనియు సర్ జ్వాలాప్రసాదుగారు ప్రకటించిరి.

ఆహారధాన్యం ఎగుమతులు

ఎగుమతుల విషయమై ప్రభుత్వ విధానమును చర్చించుచు సర్ జ్వాలాప్రసాదుగారిట్లు చెప్పిరి:—

ఆహారధాన్యముల ఎగుమతి యిదివరకే ఆగిపోయినది ఇకముందు భారతదేశవులనుండి బయలుదేరు నావలలోని వారికి కావలసిన ఆహారపదార్థములును భారతమహాసముద్రమునందలి భారత నౌకాదళమునకు జెందిన నావికులకు కావలసిన ఆహారపదార్థములును తప్ప మరెట్టి ఆహారపదార్థములు వెలుపలికి పంపబడవు. ఇవిగాక మన యితరసహాయ దేశములలో వైమానిక రాకపోకల మార్గములను రక్షించుచున్నవారికి అత్యవసరమగు ఆహారపదార్థములను; భారతదేశమునుండి తప్ప మరెక్కడనుండి ఆహారపదార్థములు తెప్పించుకొనజాలని పరిసర దేశములవారికిని నాస్వంత అజమాయిషీ క్రింద ఎగుమతిచేయుట కనుమతించెదను.

దిగుమతులు

ఒక్క దిగుమతులవల్ల చాలాక్లిష్టమైనమన ఆహారసమస్య పరిష్కారము కానప్పటికి ఆహార విధానమునందు దిగుమతు లెంత ప్రాముఖ్యము వహించుచున్నదో ప్రభుత్వమువారు గ్రహించుచున్నారు. భారతదేశమునకు ఆహారధాన్యములను పంపుటకు బ్రిటిష్ ప్రభుత్వమువారిదివరకే చాలా నావలను ప్రత్యేకించియున్నారు. ఇందు విషయమై బ్రిటిషు ప్రభుత్వమువారును, మిత్రమండలి దేశములును భారతదేశమునకు చేయుచున్న సహాయమునకు యిందు మూలకముగా కృతజ్ఞత దెలుపుచున్నాను. ఇక మీద గూడ వారీవిధముగానే సహాయము చేయవలెనని కోరుచున్నాను.

ఆర్థిక ఏకత్వము

భారతదేశము ఆర్థికముగా ఏకమనియు, రాష్ట్రములును, సంస్థానములును పరస్పరము ఒండొంటిపై ఆధారపడు చున్నవనియు ఇటీవల కొన్ని మాసముల నుండియు దేశములో జరుగుచుండిన విషాద సంఘటనల వల్ల స్పష్టమైనది. ఇండియా ప్రభుత్వమువారు నాయకత్వము వహించి రాష్ట్రములకు త్రోవజూపవలెనని భారత ప్రజలును ప్రపంచ ప్రజలును కోరుచున్నారను. విషయము స్పష్టమైనది. ఈ సవాలును, ఈ సవాలులో నిమిడియున్న బాధ్యతను అంగీకరించుట ఇండియా ప్రభుత్వ ఆహారశాఖ సభ్యుడనగు నాపరమధర్మమై యున్నది. సాధ్యమైన అన్నివిధముల ఈ ధర్మమును నిర్వర్తింప కృతనిశ్చయుడనై యున్నాను.

బర్మాలో రైల్వేసేవకులవైఖరులు

న్యూఢిల్లీ, అక్టోబరు 13:— రంగూను నుండి మాండలేకు పోయేరైలుమార్గంలో గల పిన్మానాజంక్షను, టంగూస్టేషనులపై నిన్నరాత్రి మళ్లీ బర్మామీదికి దాడిచేసిన ఆర్. ఏ. యఫ్. విమానాలు బాంబులుపడవేసెనని ఇండియా యుద్ధకార్యాలయ సమష్టిప్రకటన దెలుపుచున్నది.

జర్మనీపై బడాగ్లియో ప్రభుత్వ యుద్ధప్రకటన

ఇటలీని సహకక్షిదారుగా మిత్రరాజ్య అంగీకరణ

లండను, అక్టోబరు 13:—ఇటలీ జర్మనీపై యుద్ధము చేయునట్లు బడాగ్లియో సేనాని ప్రకటించాడు.

"జర్మనులను పారద్రోలి ఇటలీకి విమోచన ఇప్పించుటమే మా ప్రభుత్వముయొక్క ఏకైక లక్ష్యం. ఇందుకు మిత్రరాజ్యాల సహకారం, బ్రిటిషు అమెరికన్ సేనలతోడ్పాటు అత్యంతము అగత్యం. ఇటలీ దేశాన్ని ప్రేమించే వారంతా ఆ పక్షము ఈ పక్షము అనే విభేదము లేక శాయశక్తులా శత్రువినాశనానికి ప్రస్తుతము తమ దృష్టిని కేంద్రీకరించాలి. యుద్ధం అయిపోవటంతోనే శాంతి స్థాపనకు పునర్నిర్మాణానికి మన ప్రజలెల్లాంటి ప్రజాప్రభుత్వం, రాజ్యాలు ఆ విధంగా నిర్మించుకోవటానికి మన కు స్వేచ్ఛవుంది" అని బొడాగ్లియో ఇటలీ ప్రజల నుద్దేశించి ప్రకటించాడని బారీ రేడియో తెలిపింది.

మాడ్రిడ్‌లోని ఇటలీ రాయబారి అక్టోబరు 13 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఇటలీ యుద్ధప్రకటనను జర్మను రాయబారికి అందచేస్తాడని బొడాగ్లియో సేనాని ఈ పెన్ హోవరు సేనానికి తెలియపరిచాడు.

సహకక్షిదారు

జర్మనీపై యుద్ధాన్ని ప్రకటిస్తూ బొడాగ్లియో గావించిన ప్రకటనపై ఇటలీని సహకక్షిదారుగా బ్రిటను, అమెరికా, రష్యా, అంగీకరించినవి.

యుద్ధానంతరం ఎల్లాంటి ప్రజాప్రభుత్వం కావాలో ఇటలీప్రజలే నిర్ణయించుకోవచ్చునని యు. ఈ మధ్య గావించుకొన్న పరతుల కీ సంబంధము అడ్డురాదనియు. ఈ మధ్యకాలంలో ఇటలీ మిత్రరాజ్యాలకు చూపే సహకారంపై భావిసంబంధం ఉభయుల అంగీకారంపైనా ఆధారపడి ఉంటుందని మిత్రరాజ్యాలు ఒకసమిష్టి ప్రకటన గావించినవి.

క్రోను మిత్రసేనల వశమయ్యెను

బోనిఫో ఆక్రమణ

అల్జీర్సు, అక్టోబరు 13.— ఇటలీలో అమెరికను పంచమసైన్యం సాన్‌క్రోన్ అను పట్టణమును పట్టుకొనెను. బ్రిటిషు అష్టమసైన్యం బోనిఫో అను పట్టణమును ఆక్రమించెను. అష్టమ సైన్యమునకు రిసియూకూడా వశమైనది.

ఫాగియాకు ఉత్తరంగా ముందుకు పోవుచున్న మిత్రసేన నేడు కాంపోసాసాకు 14 మైళ్లదూరంలో ఉన్నది. సాలెర్నోవద్ద కొత్త మిత్రసేనలు దిగెను.

బ్రిటిషు అష్టమసైన్యం బెర్నోలీనుంచి 4 మైళ్లు ముందుకు పోయెను.

రోమునగరంవైపు దండయాత్ర

తెనాక్వియానుండి రోమునకుపోవు రస్తామీద ఇంచాటులో అనే జంక్షనుకలదు. ఇంచాటురోమీదకు బ్రిటిషుసైన్యం దండెత్తుచున్నది.

బొంబాయి కార్పొరేషను ఎన్నికలు

కాంగ్రెసు అభ్యర్థుల అఖండ విజయం

బొంబాయి, అక్టోబరు 13:— ప్రస్తుతం డిటెన్యూలుగా నున్న శ్రీయుతులు నగిన్‌దాస్, టి. మాస్టరు, యస్. కే. పటేల్, యూసఫ్ మెహరాలీగార్లు బొంబాయి కార్పొరేషను ఉపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులుగా తిరిగి ఎన్నుకోబడిరి. ఈముగ్గురు అభ్యర్థులు ఒక ఏడాదిగా కార్పొరేషను సభలకు హాజరుకాలేదనే కారణమున వారి స్థానాలకు ఎన్నికలు జరుపబడెను. కాంగ్రెసు పార్టీ యీ ముగ్గురుసభ్యులనే మళ్లీ అభ్యర్థులుగా నామినేటుచేసెను. ఇదే కారణాలచేత స్థానాలు గోల్పోయిన 7 గురు యితర కాంగ్రెసుసభ్యులు కూడా పోటీలేకయే ఎన్నుకోబడిరి.

భారత ఆహారసమస్య

కామన్సు సభలో ప్రశ్నలు

లండను, అక్టోబరు 13:—కామన్సు సభలో భారతదేశములోను అందు ముఖ్యగ బెంగాలులోను ఏర్పడిన క్షామముగూర్చి అమెరికారు ప్రకటన గావించిన పిమ్మట ఈ క్రింది ప్రశ్నోత్తరాలు జరిగినవి.

చర్చకు అవకాశం ఇవ్వబడునా?

వింటర్‌టన్ ప్రభువు (కన్సర్వేటివ్):— భారతదేశంలో కరువువల్ల జనం వీధులలోనే చనిపోతున్నారని విరుద్ధప్రకటనలు రావటంవల్ల యుద్ధయత్నానికి వ్యతిరేకంగా ప్రచారం జరిగే అవకాశం ఉంది. కాబట్టి ఈవిషయాలన్నిటికి బాధ్యత ఎవరిదో వివరంగా సమాధానం చెప్పటానికి ఒకరోజున చర్చను ఏర్పాటుచేస్తారా?

ఎమెరి:—ఇవి మామూలుగానే పరిష్కారం చేసుకోవచ్చు.

వింటర్టన్ ప్రభువు:—ఒకవిధంగా సంబంధించిన ఈ విషయాన్ని చర్చించటానికి ప్రత్యేక చర్చ ఏర్పాటుచేస్తారా?

గ్రాహంహ్వయిట్ (మితవాది):—ఎమెరిగారు రేకార్డులు చెప్పినా ఆహారంలేదనే నెపాన ఈక్షోభ ఇల్లాగే ఉండకుండా చేస్తామని చెప్పగలరా?

ఎమెరి:— ఇప్పటి దుస్థితి తొలగటానికి మాశాయశక్తులా కృషిచేస్తాం.

సర్ జాన్ వార్నర్:—ఈ దుస్థితికి సరుకు దాయటానికి రైతులుగాక, ఇతరులు, ప్రభుత్వోద్యోగుల చర్యలు కారణమనే ఆరోపణలను విచారించటానికి అనంతరమైనా ఎమెరిగారు చర్యతీసుకొనేట్లు చూస్తారా?

ఎమెరి:—మీరు చెప్పినదాన్ని నేనామోదించేస్థితిలో లేను.

ధాన్యం సరఫరా

ఎమెరి:—ఇతర రాష్ట్రాలనుంచి బియ్యం తెప్పించటానికి సర్వయత్నాలు జరుగుచున్నవి. ఏప్రిల్‌నుంచి ఆరు నెలల్లో 875,000 టన్నుల ఆహారపదార్థాలు ఒక్క సెప్టెంబరులోనే 72,000 టన్నుల ఆహారపదార్థాలు బెంగాలుకు పంపబడినవంటే యివి స్వల్పసంఖ్యలుకావు.

పిన్వెల్ (లేబరు):—ఇంతవరకు గైకొన్న చర్యలు చాలునని ఎమెరిగారు సంతృప్తులైనారా? మనకు అధికంగా ఉన్నవన్న నౌకలను ఇందుకు వినియోగించలేమా?

ఎమెరి:—పరిస్థితులు దారికి వచ్చేదాకా నాకు తృప్తిలేదు. ఇక నౌకల విషయములో మిలిటరీ ఇబ్బందులుగూర్చి సభవారికి తెలిసేవుంది.

సర్ ఆల్ఫ్రెడ్ నాక్స్:— ఈ దుస్థితికి వంగ ప్రభుత్వానికి దూరదృష్టి లోపమైందన్న మాటనిజమా? అధికారాన్ని నిర్వహించడానికి 1935 చట్టంవల్ల కట్టబెట్టి ఆ చట్టానికి ఆమోదాన్నిచ్చిన ఈ సభా సభ్యులు ఇందుకు బాధ్యులు గారా?

హిట్లరుతో వార్సలు గ్రాజియానీ సంభాషణ

బర్లిను, అక్టోబరు 13:—జర్మను వార్తాసంఘము నేడిట్లు ప్రకటించెను:—

మసులోనీ ప్రభుత్వమునకు చెందిన ఇటాలియను యుద్ధమంత్రియగు మార్షలు గ్రాజియానీ హిట్లరుకార్యాలయమువద్దనున్నాడు.

మదరాసు వరదల నష్టం

రిలీఫు కమిటి స్థాపన

మద్రాసు, అక్టోబరు 14:—వరదలవల్ల ఏర్పడిన విపరీతస్థితి అంతరించి క్రమంగ నగరంలో సామ్యపరిస్థితు లేర్పడుచున్నవి. చెరువుకట్టలగండ్లు రిపేరుచేయబడుచున్నవి. చెరువుకట్టలు తెంపుటకు కారణములగూర్చి విచారణ సలుపవలయునని ప్రభుత్వంవారు రెవిన్యూఉద్యోగులకు ఉత్తరువుల నిచ్చియున్నారు.

24 పదునుల వర్షము

అక్టోబరు 4 వ తేది సోమవారము నుండి ఆకాశం మేఘములతో నిండియుండెను. బుధవారం మధ్యాహ్నమునుండి గాలి వాన అధికముగ నుండెను. బుధవారం మధ్యాహ్నంనుండి గురువారం సాయంకాలంవరకున్ను శనివారం ఉదయం మొదలు రాత్రివరకు తెరిపిలేకుండ వర్షము కురిసినది. అక్టోబరు 4 మొదలు 10వ తేది సాయంకాలము వరకు నగరంలో 20 పదునుల వర్షంపడినది. ఆదివారం ఉదయమునుండి ఆకాశం నిర్మలంగ మేఘాలులేకుండా వుంటున్నది.

16 చెరువులు చెడినవి

మదరాసు, అక్టోబరు 14:—గత్తవారం వరదలవలన మదరాసుపరిసరగ్రామములందు యీదినవ స్థలములలో 16 చెరువులు గట్లు తెగి చెడినపనియు కొంత పశునష్టం కలిగినట్లు అధికారిత్యా తెలియవచ్చెను.

పూండి రిజర్వాయరు చేరువ వరదలలో గడ్డిపుప్పలపై తేలుచుండిన 20 మంది గ్రామస్థులు రక్షింపబడిరి. ఒక స్త్రీ నీట మునిగిపోయింది.

ఒక్క మాపీడు గ్రామంలోనే ఆరుచెరువులు చెడినవి. తిరువలంజుత్తూరు గ్రామంలో ఒక స్త్రీ 20 పశువులు, 15 మేకలు కొట్టుకపోయినట్లు తెలిసెను. కొండిచేరియం దొకస్త్రీ, ఒకబాలుడు, వెంబాకంలో 10 పశువులు వరదలో పోయినవి.

సహాయ కార్యాలు

కార్పొరేషన్సుపాఠశాలలన్ని ఒకవారం మూసివేసిరి. ఇండ్లులేనివారి కచట ఆశ్రయమివ్వబడుచున్నది.

ఎ. ఆర్. పి. కంట్రోలరు కలక్టరు, రేవనింస ఆఫీసరుని ఒకసంఘంగా నియమించి, కార్పొరేషను కమిషనరుతో ఆలోచించి ఇండ్లు లేనివారికి ఆహారం విషయమై తగు సహాయ కార్యములు సలుప ప్రభుత్వంవారు నియమించిరి. తిండిలేక మాడుచున్న ప్రజలు కనబడినచో కలక్టరుకి తెలుపవలసిందిగా కమిషనరుగారు కార్పొరేషను సభ్యులను పెద్దఉద్యోగులను కోరెను.

మేయరుగారు సహాయనిధి వసూలుచేయ నిశ్చయించిరి. వారి కపుడే రూ. 1851 చందా వచ్చెను.

కిరసనాయిలు

మదరాసులో ఎలక్ట్రికు సప్లయి తిరిగి వచ్చువరకు, ఎలక్ట్రిసిటీ ఉన్న యిండ్లకు ½ బుడ్డి కిరసనాయిలు చమురు అదనంగా యిస్తురనియు, కూపనులు పోయినవారు వెంటనే ఎ. ఆర్. పి. డివిజనలు ఉద్యోగులవద్ద బడయవచ్చునని యు కలక్టరు ప్రకటించెను.

ప్రకటన

ప్రజలకు యింతమూలమున తెలియజేయునదేమనగా, తిరుమలై గ్రామములో కలరా వ్యాధి వ్యాపించియున్నందున, తిరుమలై కొండలకు పోవు యాత్రికులు ముందుగానే టీకాలను వేయించుకొనవలెనని హెచ్చరించుచున్నాము.

తిరుమలై తిరుపతి దేవస్థానముల ఆఫీసు, తిరుపతి. } (సం.) బి. వి. శ్రీహరిరావు, బి.ఏ., బి.ఎల్. కమీషనరు.

మీ తల్లి
మీ మెడగొలుసు రాగం కలిగివుంది
జాబ్‌కో
మీ ప్రాణమిత్రునిగా చూచుకోమని ఆమె మీకు చెప్పడమే అందుకు గుర్తు. అంతకు పూర్వమే మీరు దానిని వరించారు. మీ తల్లియొక్క ప్రేమ ఆ బంధాన్ని బలపర్చింది.

సెం. 6

నోటీసు

వేరాలవాస్తవ్యుడు తడవర్తి

సుబ్బారాయుడు చేసినట్లుగా ప్రజలకు హెచ్చరిక అను శీర్షికక్రింద ది 1-10-1943 తేదీగల ఆంధ్రపత్రికలో ప్రచురింపబడిన ప్రచురణలోని సంగతులు అబద్ధములు, కల్పితము అయియున్నవి. తడవర్తి సుబ్బాయండ దస్కతుగల తెల్లకాగితములు అప్పిడవిన్న వగైరాలు నావద్ద యేమియున్నలేవు. నేను దుర్వృత్తులలో తిరుగుచుండుటగాని కొద్ది మొత్తములు తీసుకొని పెద్ద మొత్తములకు నోట్లను వ్రాయుటగాని వగైరా సదరు హెచ్చరికలోని సంగతులు అబద్ధములు.

వృద్ధాప్యముచేతను రోగ గ్రస్తతచేతను మతిభ్రమించి గ్రహణశక్తి నశించి యెట్టి మనోదార్ఢ్యము లేక తన మంచి చెడుసలను తాను గుర్తించుకోలేని దుర్బలదుస్థితిలో యున్న నా దత్తుతండ్రిగారగు తడవర్తి సుబ్బారాయుడుగారిని నేను యింటిలో లేని సమయమందు ఆయన అల్లుడు తాటికొండ సుబ్బారాయుడు ఆయనకుమారుడు వెంకట సుబ్బారావును వారికి మిత్రుడు నాకు విరోధియగు తాటికొండ సూర్యనారాయణయు కక్ష ప్రోత్సాహమునకు లోనయి ఆయన సాయముతో కొంత చరాస్తి వగయిరాలతోసహా వారియింటికి తీసుకొనివెళ్లి మతి భ్రమించియున్న తడవర్తి సుబ్బారాయుడిని లోబరచుకొని కొన్ని కాగితములను సృష్టించి ఆయన పేరుతోయున్న యావత్తు స్థిరచరాస్తు లో కొంతఆస్తిని అక్రమముగా కాజేయు దుర్దేశ్యముతో ది 15-9-43 తేదీగల దస్తావేజు వగయిరాలను వ్రాయించుకొని యున్నట్లు తెలియుచున్నది. పైహెచ్చరికలోనూ అందులో-వక భాగమైయున్నది. అట్టి దస్తావేజులను వ్రాసియిచ్చుటకు తడవర్తి సుబ్బారాయుగారికి యెట్టిహక్కులను నేను లేవు. అని నన్ను బద్ధపరచజాలవు. వాటిపట్టి తాటికొండ సుబ్బారాయుడు, వెంకటసుబ్బారావులను తడవర్తి సుబ్బారాయుడుగారి పేరుతో యున్న స్థిరచరాస్తుల యందు యెట్టి హక్కులుసంక్రమించజాలవు. తడవర్తిసుబ్బారాయుడు పేరుతో యున్న యావత్తు స్థిరచరాస్తులయందు నాకు కనికే సంపూర్ణ హక్కు అధికారములు గలవు. గాన తడవర్తి సుబ్బారాయుడుకుగాని తాటికొండ సుబ్బారాయుడు, వెంకటసుబ్బారావులకు గాని యెవరు యెట్టిఅప్పులు యిచ్చినను ప్రోనోట్లు వగయిరా బాకీలు క్రిదగాని మక్తాలు అద్దెలు క్రిందిగాని యెట్టివెల్లుగా యిచ్చినను భూములు వగయిరాలు స్వాధీనముచేసికొనినను అవి నన్ను బద్ధపరచజాలవు అని యిరు మూలముగా తెలియజేయటమైనది.

నాయొక్క పరపతికి పరువుకు భంగము కలుగజేయవలెనన్న దురుద్దేశ్యముతో చేయబడిన పైన తెలిపిన హెచ్చరికకు కారణభూతులను అందరినీ దగ్గర అవసరమగు సివిల్ క్రిమినల్ వగైరా చర్యలు తీసుకోబడును.

తడవర్తి వీరాస్వామి వ్రాలు,
పేరాల 11-10-43

నాకో రబ్బర్ వర్క్స్, కోయంబత్తూరు.

(రైల్వేలకు, యితర పరిశ్రమిక సంస్థలకు, అన్నిరకముల రబ్బరు మరియు యెబోనైట్ సామానులను సరఫరా చేయువారు.)

రేడియేటర్ హోసులు-అన్ని సైజులు-పాకెట్ బల్బులు, యిండస్ట్రియల్ & యెలెక్ట్రికియనుల చేతితొడుగులు, సర్జికల్ చేతితొడుగులు, యెనీమా, స్టైత్ స్కోపు ట్యూబింగులు, గ్యారీపైపులు, అన్నిసైజులు, అన్నిరకముల యెబోనైట్ సామానులు. ఇతర వివరములకు వ్రాసి కనుగొనవచ్చును.

సిల్కు, ఊన్ని, స్టాండర్డు గుడ్డ తుంపులు

గొప్ప తగ్గింపు! ఇడ, దీపావళి పండుగలకు గొప్ప విడుదల అవ్వుకము! సరకు కొద్దిగా ఉన్నది!

మా శాశ్వత ఖాతాదారులకు ముఖ్యముగానున్ను, యితర గుడ్డలవర్తకులకు, యింకు మూలమున సంతోషపూర్వకముగ తెలియజేయున దేమనగా, ఇడ, దీపావళి పండుగల సందర్భమున 10% తగ్గింపు యిచ్చుటకు తీర్మానించుకొంటిమి. బజారుధరల కన్న మా ధరలు తక్కువగా నుండు. సరకు కొద్దిగా వుండుటచేత యీ తరుణాన్ని త్వరగా వినియోగించుకోమని మా ఖాతాదారులను కోరుచున్నాము. ఏలనన, సరకు త్వరలో అయిపోయే అవకాశం వున్నది.

ఎం. బి. స్పెషల్ మిక్సెడ్ నెం. 902:—దీనిలో మొరోసీన్, జార్జట్టీ, దిల్, ప్యాస్, బాస్కెటఫేటా, శాటిన్, వాయిల్స్, పాప్లయినులు, లాంగ్ క్లాత్తు, మల్లులు, టెన్నీస్ టూల్ మర్డింగులు, సూటింగువగైరాలు. వేర్వేరు డిజైనులుగల చీరగుడ్డలుకలవు. 2-15 గజాల పొడవులవి. వెలలు 200 పౌ॥ రు. 1800/-, 100 పౌ॥ రు. 660/-, 50 పౌ॥ రు. 334/-, 20 పౌ॥ రూ. 135/- లు.

స్పెషల్ ఊన్ని మిక్సు నెం. 911:—ఇందులో ఆకర్షణీయమైన డిజైనులు, సాదాగళ్లు, చారలుగల గొప్పరకపు ఊన్నిగుడ్డలు, సర్జి వగైరాలు ఉండును. స్త్రీపురుషులకు, సూట్లకు, కోట్లకు పనికివచ్చును. అన్నిరకాలు ఇంగ్లీషుడిజైనులు, కలర్లు. పొడవు గజ॥ 5-40 లవరకు నుండును. వెలలు 100 పౌ॥ రు. 1050/-, 50 పౌ॥ రు. 835/-, 20 పౌ॥ రు. 338/-, 10 పౌ॥ రు. 172/-, 5 పౌ॥ రు. 88/-.

ఎం. బి. నూలు మిక్సెడ్ నెం. 905:—ఇందులో పాప్లిను, చినట్టు, వాయిల్స్, లాంగ్ క్లాత్తు, మల్లులు, క్రేపే, జీన్స్, సూటింగుడ్డలు, కోటుగుడ్డలువగైరాలు తదితర పాప్యులర్ డిజైనులుగల, కర్టీనూలుగుడ్డలు, జీన్స సూటింగు, కోటింగు వగైరాలు తదితర సామాన్య డిజైనులు గలవి ఉండును. పొడవు గజ॥ 8-20 ల వరకు వుండును. వెలలు 200 పౌ॥ రు. 660/-, 100 పౌ॥ రు. 335/-, 50 పౌ॥ రు. 170/-, 20 పౌ॥ రు. 70/-.

ఎం బి. అద్దకపు చీన్తు నెం. 908:—ఇందులో స్త్రీలకు, బిడ్డలకు, జంపర్లు ఫ్రాకులు, బ్లౌజులు వగైరాలకు పనికివచ్చే అందమైన నవీన డిజైనులుగల గుడ్డలుండును. గజ॥ 5-10-15-20 లు పొడవుండును. వెలలు 200 పౌ॥ రు. 600/-, 100 పౌ॥ రు. 305/-, 50 పౌ॥ రూ. 155/-, 20 పౌ॥ రూ. 65/-.

మరా:—ప్రతిఆర్డరులోను 25% అడ్వాన్సు పంపుకోవలెను. మిగతా ముత్తము బ్యాంకుద్వారా గాని వి.పి.పి. ద్వారాగాని వసూలుచేసుకొనబడును. పై రేట్లలో 10% డిస్కౌంటు యివ్వబడును.

MAISHI BROS.,
Whole Sale Cloth Merchants, 73, Mirza Street, Bombay No. 3

కావలెను

ఇండియా అంతటను సప్లయిచేయ బడుచున్న మా ఆయిల్ యింజనులకు పని చేయుటకు స్వతంత్రధరము, యోగ్యతలు కలిగియున్న మెకానిక్కులు కావలెను. అచ్చ అనుభవమున్నట్టి జీతము యివ్వబడును. యోగ్యత, అనుభవము, యోగ్యతా పత్రములు వగైరాలతో దరఖాస్తులు పంపుకొనుడు.

Cooper Engineering Ltd,
Satara Road.

విశాఖపట్టణం డిస్ట్రిక్టుబోర్డు

బోర్డు సెకండరీస్కూళ్లలో ఫిజికల్ ట్రేయినింగు ఇన్స్ట్రక్టర్లుగానియమింపబడుటకు రూ 25-2/2-45 ల స్కేలుపైన బి. ఎం. సి. ఎ కాలేజి ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషను యోగ్యతలు గల అభ్యర్థులనుండి యీ దినమున పత్రికలు చేసినవారికి ది 18-10-1943 వ తేదీలోపుగా చేరులానున దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రతి దరఖాస్తుదారుడు తన పేరున్ను, కులము, యోగ్యతలు, పూర్వానుభవము ఏమైనాయుండిన ఆ వివరము తెలుపవలెను

(సం) జి. జగన్నాథరాజు,
ప్రెసిడెంటు, జిల్లాబోర్డు, విశాఖపట్టణం.

టెండరు నోటీసు

మద్రాసు హ్యాండ్‌లూం వీవర్సు ప్రొవిన్షియల్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్.

148, మౌంటురోడ్డు, మద్రాసు.

ఈ దిగువ నెంబర్ల నూలును కొనుటకు 20-10-1943 తేదీలోపుగా, దిగువ పరకము చేసినవారికి సరళమగున టెండర్లు కోరబడుచున్నవి నూలుబేళులు, దక్షిణ ఇండియా మిల్లులలో తయారైనవి ఒక ప్రత్యేక మిల్లునూలును పేర్కొనిన ఏ టెండరుగాని అంగీకరింపబడదు. జిల్లాలలో మా ఎంపోరియములకు యఫ్. ఓ. ఆర్. ధరలు తెలుపవలెను

నెంబర్లు:—10, 12, 14, 16, 19, 20, 20½, 21, 22, 24, 25, 26, 30, 32, 40

ఆర్. మోచ్. హాబ్‌డే,
బిజినెస్ మానేజరు:
మద్రాసు హ్యాండ్‌లూం వీవర్సు ప్రొవిన్షియల్ కో-ఆపరేటివ్ సొసైటీ, మౌంటురోడ్డు, మద్రాను.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి

కుష్టు - సుఖ - చర్మ బొల్లి -

బొమ్మధములు ఎల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవమున్నదుబట్టి, ఇట్టి దీర్ఘవ్యాధులకు సుంట్టు మొదలు చికిత్స కని పెట్టి, జనకు పేలగోసులను ఆరోగ్యవంతులుగా చేయుటచే

వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) తిణుకు, తూ॥గో॥

వాగ్గేయుల గేయములు

స్వరయుక్తముగ సేకరించి ప్రకటించవలెను

కాకినాడ గాయకసభ తీర్మానాలు

(మా విలేఖరుల వద్దనుండి)

కాకినాడ, అక్టోబరు 12:—కాకినాడ దళరా ఉత్సవముల సందర్భమున సరస్వతీ గానసభ వారి యాజమాన్యమున జరుపబడిన గాయక మహాసభకు సంగీత కళానిధి శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారు అధ్యక్షత వహించిరి. ఆ సమావేశంలో ఆమోదింపబడిన తీర్మానము లీ దిగువ ప్రకటింపబడినవి.

తీర్మానములు

ఆంధ్రయూనివర్సిటీవారు సంగీతమున ప్రత్యేక ప్రణాళికలు 'సంగీతభూషణ' 'సంగీతవిశారద' ఇత్యాదుల నేర్పాటుచేయనిదే సంగీత మీఆంధ్రదేశమున నాన్నత్యము దాల్చుటకు వీలులేదు. కావున అట్లు సత్వరమున నేర్పాటు చేయవలసిందిగను, క్షేత్రజ్ఞ మున్నగు వాగ్గేయుల తెనుగు పదములు మొదలగునవి స్వరముతో నచ్చువేయించుటకు బలయు సాధనములు అన్వేషించి ఏర్పాటుచేయుటకు యీ సభవారు కోరుచున్నారు.

మరియు సంగీతజ్ఞులు సంగీత ప్రియులున ఇంతవరకు అచ్చులో లేనట్టి త్యాగరాజు రామదాసు, క్షేత్రజ్ఞ, భద్రగిరి సుబ్బారాయుడు, పారంగాణి మున్నగు వాగ్గేయుల గేయములు స్వరయుక్తముగా సేకరించి అచ్చువేయుటకు తోడ్పడవలసిందిగ ఈ సభవారు కోరుచున్నారు.

లక్ష్యలక్షణములు బాగుగ బాటించి సంగీతమును వెలయించుటకు సంగీతజ్ఞులు నీ సభవారు కోరుచున్నారు. సినీమా, గ్రామఫోనులు జనబాహుళ్యమును సరికట్టుచున్నవి కావున అందలి సంగీతము కర్ణాటక సంప్రదాయ యుక్తముగ నుండునట్లు చూచుటకు సంగీతజ్ఞుల నీ సభవారు మిక్కిలి కోరుచున్నారు. అప్పుడే ఆంధ్రదేశ మీ విద్యయందు తన వ్యక్తిత్వము పూర్వమువలె చాటగలదని అభిప్రాయపడుచున్నారు.

రేడియోస్టేషను అధికారులు ఆంధ్రదేశమందలి విద్వాంసులకు మరికొంత సావకాశములు కలుగజేయుచున్నను ఆయా సమయములు ఇచ్చుటలోను సన్మానములు ఇచ్చుటలోను తదితరప్రాంతము గాయకులవలె చూడబడుటలేదని తెలుపుచు నట్లు చేయుట కీసభవారు రేడియో అధికారులను కోరుచున్నారు.

సంగీత పోటీపరీక్షలు

శ్రీ సరస్వతీ గానసభ యాజమాన్యమున జరిగిన సంగీత పోటీ పరీక్షలందు ప్రథమముగా నుత్తీర్ణులయిన రాజమండ్రి వాస్తవ్యులు తాళ్ళూరి సీతామహాలక్ష్మి యను బాలికకు ఫిడేలు వాద్య నైపుణ్యమునకు బంగారు పతకమును, టి. ప్రభావతి బాలికకు మృదంగ వాద్య విశేషమునకు బంగారు పతకమును బహుమతులు ఫిడేలు 2 వ బహుమానము రజతపాత్ర, యీమని మాణిక్యాంబ కొసగబడెను. గాత్రమున పతకము బడయుటకు తగు నేర్పరులు లేమి ఈమని ప్రభావతికి రజతపాత్ర యు చామర్తి వరలక్ష్మి (గుంటూరు), సి సత్యవతి ఉభయులకు రజత పేటిక లొసగిరి సదరు బహుమానములు గాయక మహాసభాధ్యక్షులు వేంకటస్వామినాయుడుగారి చే నొసగబడెను. చిన్న బాలిక రుక్మిణికి ప్రత్యేక బహుమాన మొసగబడెను.

బెజవాడలో వేదశాస్త్రసభలు

బెజవాడ, అక్టోబరు 8:—51 వ వార్షిక శరన్నవరాత్ర వేదశాస్త్ర సభలు ఈ రోజున స్వధర్మ స్వారాజ్య సంఘమువారి యాజమాన్యమున "కవుతా బిల్డింగ్స్"నందు జరుపబడెను. శ్రీ శతావధాని పండిత కాశీ కృష్ణాచార్యులు గారు అగ్రాసనాధిపత్యము వహించిరి. దక్షిణ హిందూదేశ మంతటినుంచిన్నీ, వేదశాస్త్రములందు ప్రవీణులను 500 మంది పండితులచే సభ యలంకరింపబడెను. విద్యారణ్య భాష్యము, ఘన, జట, క్రమాంతస్వాధ్యాయములలోని పరీక్షలలో నుత్తీర్ణులయిన వారికి అగ్రాసనాధిపతిగారు యోగ్యతాపత్రములు నిచ్చిరి. విద్యారణ్యము నందు ఆంధ్రదేశములో పరీక్షలు జరుపు సంస్థ ఇదియొక్కటి మాత్రమే.

పెద్ద పండితులు వారివారి ప్రజ్ఞా విశేషములను సభలో వెల్లడించిరి. శ్రీ శతావధాని పండిత చర్లపిల్ల వెంకటశాస్త్రిగారు వగైరా ప్రముఖులు వేదవిద్యలయొక్క ఉత్కృష్టతను గూర్చి వుపన్యసించిరి. శ్రీ కవుతా సూర్యనారాయణరావుగారు పండితులకు బహుమతుల నిచ్చుటతో సభ ముగిసెను.

శ్రీ వెంకటరెడ్డిగారికి వెరోలు

చిత్తూరు, అక్టోబరు 11:—మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఆర్. వెంకటరెడ్డిగారికి మరొక నెలదినములు పెరోలు నిచ్చియున్నారు. శ్రీ రెడ్డిగారి కుమార్తెకు జబ్బు యింకను పూర్తిగా నయముకాలేదు.

బల్లారి ఆంధ్రమహాసభ

వర్కింగుకమిటీ స్థాయిసంఘ సభలు తేది

బల్లారి, అక్టోబరు 13:—ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శియగు వెన్నేటి సత్యనారాయణగారి రిట్లు ప్రకటించుచున్నారు:-

ఆంధ్రమహాసభ తాలూకు క్రొత్త మెంబర్లుగల వర్కింగుకమిటీ సమావేశమున్ను, స్థాయిసంఘ సమావేశమున్ను యీనెల 23 తేదిని బల్లారిలో జరుగును. వర్కింగుకమిటీ సమావేశం సాయంకాలం 5 గంటలకున్ను స్థాయిసంఘ సమావేశం సాయంత్రం 7 గంటలకు న్ను జరుగును. ఆంధ్రమహాసభ ఆహ్వాన సంఘముయొక్క ఈ కార్యాలయంలో సమావేశాలు జరుగును. వార్షిక నివేదికయున్ను ఆడిటర్లరిపోర్టున్ను ఆర్థిక పత్రమున్ను, మహాసభలో ప్రతిపాదింపబడగల చిత్తుతీర్మానములున్ను ప్రెసిడెంటుచే అంగీకరింపబడు తదితర విషయములున్ను ఆ సమావేశంలో ఆలోచింపబడును. మెంబరు లందరును ఆ సమావేశమునకు హాజరు కావలెనని ప్రార్థితులు.

స్థాయిసంఘములోను, వర్కింగుకమిటీలోను క్రొత్తగా చేరియున్న సభ్యులతాలూకు అడ్రెసులు ఆయా జిల్లాలనుండి మాకు అందలేదు. కనుక, యీ పత్రికా ప్రకటనయే ఆ సభ్యులందరకూ అందజేయబడిన ఆహ్వానంగా గ్రహింపగోరుచున్నాము. ఆయా జిల్లాలలోని ఆంధ్రమహాసభా సమావేశకర్తలను స్రముఖులు తమ జిల్లాలోవున్న స్థాయిసంఘ సభ్యులకు యీ విషయమును తెలియజేయగోరుచున్నాము.

తీర్మానములను ప్రతిపాదింపగోరు సభ్యులు 20 తేదీలోగా తమ తీర్మానముల ప్రతులను పంప ప్రార్థితులు.

ఆంధ్రమహాసభకు వచ్చేప్రతినిధుల జాబితాను ఇంకను ఇచటి ఆహ్వాన సంఘమువారికి అందలేదు. ఈ నెల 20 తేదీలోగా సదరు జాబితాలను ఆయాజిల్లాలోని సభా సమావేశకర్తలు పంపవలసినదిగా ప్రార్థించుచున్నాము.

గుంటూరు జిల్లా మెడికలుసంఘపు ఎన్నికలు

గుంటూరు, అక్టోబరు 10:—గుంటూరు జిల్లా మెడికలు సంఘపు వార్షికసమావేశము నిన్న సాయంకాలము జరుపబడెను. జిల్లా మెడికల్ ఆఫీసరు శ్రీయుత డా॥ కే. యస్. సుబ్రహ్మణ్యంగారు అధ్యక్షత వహించిరి. ఆడిట్ పార్టీ అనంతరము శ్రీయుత డా॥ జి. వి. హనుమంతరావు కార్యదర్శిగారు నివేదికను చదివిరి..

క్రొత్త సంవత్సరమునకు ఈ క్రిందివారు కార్యనిర్వాహకులుగ ఎన్నుకోబడ్డారు.

డాక్టరు కే.యస్.సుబ్రహ్మణ్యం, (జిల్లా మెడికల్ ఆఫీసరు) అధ్యక్షులు; డా॥ జాన్, ఉపాధ్యక్షులు; డాక్టరు జి. వి. హనుమంతరావు; జనరల్ కార్యదర్శి, డా॥ అయాజ్ ఖాన్ సంయుక్త కార్యదర్శి.

ఈజిల్లాసంఘమువారు డా॥ పరుచూరి వీరయ్యచౌదరిగారిని ఆంధ్రరాష్ట్ర మెడికల్ సంఘపు అధ్యక్షులుగా ఎన్నుకొనిరి. శ్రీమతి ద్వారకిబాయి, డా॥ తిరుమలరావు, డా॥ గురుమూర్తి పై సంఘపు ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

గుంటూరులో నవంబరు నెలలో జరుగు ఆంధ్రరాష్ట్ర మెడికల్ సమావేశమునకు డా॥ టి. చిదానందముగారిని ఆహ్వాన సంఘాధ్యక్షులుగా ఎన్నుకొన్నారు. డా॥ జి. వి. హనుమంతరావు జనరలు కార్యదర్శిగాను, డా॥ రావుసాహెబు సి. హనుమంతరావు (పైసమావేశమునకు) సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకొనబడిరి.

శ్రీయుతులు డా॥ పి. హెచ్. విట్టల్ రావు, టి. చిదానందము, జి. వి. హనుమంతరావు, కలకత్తా అఖిలభారత మెడికల్ సంఘపు ప్రతినిధులుగా ఎన్నుకోబడిరి.

శ్రీయుతులు డా॥ జి. వి. హనుమంతరావు, టి. చిదానందము, పి. సుబ్రహ్మణ్యం, శ్రీమతి ద్వారకిబాయిగార్లు, ఆంధ్రరాష్ట్ర మెడికల్ సంఘపు ప్రతినిధులుగా సభ్యులచే ఎన్నుకోబడిరి.

క్షామనివారణ కార్యాలకు ప్రత్యేకోద్యోగి

ధర్మవరము, అక్టోబరు 11:—అనంతపురముజిల్లా క్షామనివారణ కార్యములను బరిశీలించుటకై ప్రత్యేకముగా నియమింపబడిన కలెక్టరు శ్రీ అరుణాచలముగారు నిన్న నిచటికివచ్చి ఛార్జుతీసికొన్నారు. వీరి యాఫీసు ప్రాతఃపుష్యుటికి లెక్టరు ఆఫీసులో నేర్పాటుచేయబడినది. ఇందులో ఒక హుజూర్ శిరస్తదారు 4 గుమాస్తాలు ప్రకృతము ఏర్పఱుపబడినారు. అవసరమగుచో ఇంకను సిబ్బంది హెచ్చింపబడును.

గుంటూరుజిల్లాలో అరెస్టులు

అక్టోబరు 11:—శ్రీయుతులు మదనపల్లి సూర్యనారాయణ, వి. యల్. సుందరరావుగార్లు బాపట్లలో అరెస్టుచేయబడి గుంటూరుకు యిటీవల తీసుకొనిరాబడిరి. వీరిద్దరు తాడికొండ జాతీయ యువజన మహాసభలో మాట్లాడినందులకు అరెస్టులు జరిగినవి.

శ్రీయుత చెఱువు సుబ్రహ్మణ్యంగారు జామీన్ మీద విడుదలకాబడ్డారు.

ఉద్యోగులమార్పులు

మదరాసు, అక్టోబరు 14:—

ఎస్. అప్పాండిరాజాగారు, కర్నూలు జిల్లా పోలీసు సూపర్నెంటుగ నియమింపబడిరి. బి. డబ్ల్యు. లాబెలుగారు మదరాసు ట్రాఫికు డిప్టీ కమిషనరుగ నియమింపబడిరి.

ఎన్. చంగయ్యగారు బి. కె. మంజునాథయ్యరుగారు, సూపర్‌వైజరులు అసిస్టెంటు ఇంజనీర్లుగ నియమింపబడిరి.

ఆహ్వానము

బెజవాడ మెయిన్ రోడులో నున్న మా ఉడిపి కృష్ణానంద భవన్‌కు విచ్చేయుడు. భోజనమునకు, నివాసమునకు అత్యుత్తమమైన హోటలు.

రు 50 లు బహుమానం

నామనుమడు మల్లూరి సుబ్బారావు, వయస్సు 16 సం॥ లు చామన చాయగాను, లావుగాను, పొట్టిగాను వుండును. అక్టోబరు 3 వ తేదీనుంచి కనపించుటలేదు. అతనిని పట్టితెచ్చినవారికి ఖర్చులుగాక రు 50 లు, బహుమానము యివ్వబడును.

మల్లూరి చినకామరాజు,
జగన్నాథపురం, కాకినాడ.

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము

జి. వి. రెడ్డి, ప్రొపయిటరు, బి. రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

గట్టి సంచులలో మంచి విత్తులు

నాణ్యము, చౌక రెండూ కలసిన మంచి శాఖీ విత్తులను, 3, 7, పౌనులసైజులలో సుప్రసిద్ధ సంచులలో పాకి శీలుచేయబడిన, స్టీమ్సు సెలెక్ట్ ముడి నీలగిరి శాఖీనే వాడండి.

బ్లాకిస్టులకు మామూలు నప్పయిలను సరఫరాచేయుటకు కలిగిన అని వార్యమైన నిబంధనలు, అంతరాయములు యిరవను పున్నవి. త్వరలో అవకాశం కలుగుదుంతోనే, మా ఒక లవరకం శాఖీవిత్తుల 3, 7 పౌను సంచీలను దుకాణాలకు ధారాళంగా పంపుతాము. అంతవరకు ఓపికతో వుండవలసినదని మా ఖాతాదారులను కోరుచున్నాము.

ప్రశస్తమైన సెలెక్టెడ్

స్టేన్సు కాఫీ

టి. స్టేన్సు అండ్ కో., లిమిటెడ్,
మానేజింగు ఏజంట్సు,
ది యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ, లిమిటెడ్, కోయంబత్తూరు.

మద్రాసు ఏజెంట్లు: మెసర్సు బక్కం బ్రదర్సు, 12 అండ్ 13, వైనాబజారు, మద్రాసు.

కాకినాడ యేజంటు:—శ్రీనాథ హనుమంతరావు, మర్చంటు యేజంటు, కాకినాడ.

బెజవాడ యేజంటు:—ఎస్. సి హెచ్. మల్లప్పరాజు, మానుఫాక్చరర్సు రిప్రజంటేటివ్సు, బెజవాడ.

మధుర యేజంట్సు:—స్టేన్సు కాఫీ అండ్ జనరల్ యేజన్సీ, 77, అమ్మన్ సన్నిధి వీధి, మధుర.

శేలం యేజంట్లు:—మెసర్సు వెంకటేశ్వర అండ్ కో, సేలం టౌన్ రైల్వే స్టేషనుపక్క, సేలం.

ట్రిచీ యేజంట్లు:—అర్జునం అండ్ కో, కారోసేషన్, గార్డెన్ రైల్సు, రెప్పాసులం పోస్టు, తిరుచునాపల్లి.

కుంభకోణం యేజంటు:—ఎం. అలగప్పెర్ల, మర్చెంట్సుల్ యేజంటు, రైల్వేస్టేషన్ హనుమాన్‌కోయిల్ రోడ్, కుంభకోణం.

పరికటన

ప్రస్తుత కాలపరిస్థితుల ననుసరించి బంగారము, వెండి, పాదరసము, మొదలగు సరుకుల ధరలు విపరీతముగ పెరుగుటవలన

1943 సం॥ రం అక్టోబరు 1 వ తేదీనుండి

కొన్ని ఔషధములకు ధరలు హెచ్చు చేయబడినవి. ఈ సంగతి మా ఖాతాదారులు గమనించ కోరుచున్నాము.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము,
చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా.

శ్రీ మురళీకృష్ణా పిక్చర్సు, కర్నూలువారి తెనుగు చిత్రం

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి విశ్వరూపం

శ్రీశైల మహాత్మ్యం క్షేత్రలో షూటింగు మద్రాసునందు ప్రారంభచేయబడును.

మ్యూజిక్ డైరెక్టర్ ఎం, వేణు. అసిస్టెంటు మ్యూజిక్ డి. నాగరాజు.

టి. హనుమాయమ్మగారు
కె. కనకవల్లిశౌరీగారు
కె. ఎ. పి. సుందరిదేవిగారు S.S.L.C.
కె. రత్నాబాయిగారు
శ్రీమతి కామాక్షిదేవిగారు
,, పి. రాజేశ్వరిగారు
టి. రంగనాథమహారిగారు
కె. జానకినాథంగారు
కె. ముసేంద్రమతిగారు
టి. శ్యామలాంబగారు.

కె. గోపిందాస్వాములు
జి. శ్రీరామమూర్తిగారు
కె. మల్లికార్జునస్వామిగారు
కె. వెంకటస్వామిగారు
కె. బలరాము రెడ్డిగారు
వి. లక్ష్మీనారాయణశాస్త్రిగారు
ఎ. అహింసాస్వాములు
జి. అంజనేయదాస్యులుగారు
టి. శ్రీనివాసరావుగారు
జి. ప్రభన్నాంజనేయులు
మాణిక్యాలరావు మొదలుగాగలవారు.

Director
Silpakalanidhi, Kavi
K. V. Panakala Row
Kurnool.

వేజీలు 840 **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0

మన ఆంధ్రులు తెలుగని మహాభక్తుల చరిత్రము లెన్నో యిందున్నవి. కావున నీ యిది సంపూర్ణభక్తవిజయము. హిందూదేశమంతయు తిరుగలేనివారును, అనేకభాష లెరుగనివారును, స్వయముగ మహాభక్తులను సేవించి యుండనివారును ఇది చదివినచో భక్తియొక్క సంపూర్ణత తెలిసికొనగలరు. దళసరికాగితాలు. కాలికోబైండు. రు 6/- ముందే పంపి రైలు స్టేషన్ తెలుపువారికి ఖర్చులభరించి పుస్తకముంపెదము. సరస్వతీపవర్ ప్రెస్, రాజమండ్రి.

పునర్యౌవనం పొందేదెట్లా?

రెజువైన్ చికిత్సవలన యౌవ్వనం తిరిగి పొందవచ్చును. దానిని సేవించు నన్నాళ్లు నిద్రహారం కల్గియుండవలెను లేకపోతే దానిని సేవించి ప్రయోజనం లేదు. మొదటిరోజునకే గొప్పగుణం కనిపిస్తుంది. రెండు ఔషధాలున్నవి. ఒకటి లోపలికి పుచ్చుకోవలెను. రెండవది పైపూతకు. దానిని సేవించు వ్యక్తి గాలానికి రెజువైన్ అని చెప్పబడును ఈ రెండుమందుల గుణము మొదటి మోతాదుకే కనిపించును. ఆరోగ్యవంతుడు దీనిని సేవించినచో యౌవ్వన సౌఖ్యాన్ని పూర్తిగా అనుభవించగలడు. 4(2-79)

పూర్తిమోతాదు రు. 5/- పోస్టేజి 0-11-0 ప్రత్యేకం నిద్రహీన క్షీణులవారికి మాత్రమే ఔషధముపంపబడును.

అడ్రసు:-AKSIRI DAWA KHANA,
Kalan Mahal (A P.M.) P. B. 41, DELHI.
స్టాకిస్టులు: అప్పా అండ్ కో, వైనాబజారు, మద్రాసు.





ఉక్కుకు ప్రేమగీతం

ఆనందానికి, ఆత్మోత్సాహానికి సంగీతమే యెప్పుడూ మూలాధారం. ఉక్కు గ్రామఫోను సూటులు, సౌండుబాక్సు ద్వారా, మనం అనుకున్నప్పుడల్లా ఎన్ని యిష్టమొచ్చిన సంగీతాన్ని వినవచ్చును. నిరంతర కార్యవ్యాపృతమైన ప్రపంచానికి ఆనందాన్ని, విశ్రాంతిని తీసుకొస్తుంది, ఉక్కు.

TATA and SCOB
తాతా అండ్ స్కాబ్

తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్; స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ బెంగాల్ లిమిటెడ్ వారిచే ప్రకటింప బడినది.

T. N. 3291

సోలినిటరీమార్కు అరవిందు ధోవతులు.

ప్రసిద్ధి కెక్కిన ఈ మార్కు ప్రతిఅరవిందు ధోవతి మీదా వుంటుంది

అందమునకును, చల్లదనమునకును ప్రసిద్ధి కెక్కినవి సన్నని నూలుతో తయారైన ఈ అరవిందు ధోవతులు వుతికిన కొలది మెత్తబడి చూచుటకు మనోహరముగా నుండును

హుమ్మదాబాదు

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetry St, Madras.